సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
శుక్రవారం 3 మే 2024 పేజీలు 8

**పా**ర్లమెంటు ఎన్నికల పోలింగ్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఇకకేవలం పోలింగ్‌కు పదిరోజులు, ప్రచారానికి వారం రోజుల గడువు మిగిలి ఉండటంతో బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారాన్ని తారా స్థాయికి తీసుకు వెలుతున్నారు. మండే ఎండలను సైతం లెక్క చేయకుండా నేతలు గ్రామాల్లో పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బిఆర్ఎస్ అభ్యర్థి సైతం ప్రణాళికా బద్దంగా తమ ప్రచార పర్యటనలు కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం ఇతర పార్టీలకన్నా ఒక అడుగు ముందంజలో ఉన్నారు. దశాబ్దకాలం ప్రజా ప్రతినిధులుగా ఉన్న బడానేతలు సైతం ప్రచారంలో పాల్గొంటుండగా వారికి ప్రజాదరణ ఏమాత్రం లభిస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది.

– *నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*

- అసెంబ్లీ ఓటమితో బలహీనం
- ఆరెండు నియోజకవర్గాల్లోనూ ఎదురీతేనా?
- ఓడిన చోటమార్పు కష్టమేనా?
- కాంగ్రెస్ పభుత్వ వైఫల్యాలు
- బిఆర్ఎస్ నేతల అరాచకాలు
- ఏ వ్యతిరేకత ఎక్కువ ప్రభావం చూపనుంది?

# చతికిలబడ్డ కారు
# పరిస్థితి చక్క బడేనా?



**అసెంబ్లీ ఎన్నికల ఓటమితో బలహీనం..**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఐదింటిలో బిఆర్ఎస్ ఓడిపోయింది. ఓడిన ఐదింటిలో కల్వకుర్తి నియోజకవర్గంలో మూడవ స్థానంలో బిఆర్ఎస్ భ్యర్థి సరిపెట్టుకోకతప్పని పరిస్థితి కల్గింది. ఇక కొల్లాపూర్ ,వనపర్తి, అచ్చంపేట నియోజకవర్గాలలో సైతం కాంగ్రెస్ చేతిలో భారీ ఓట్ల తేడాతో ఓటమి పాలయింది. ఐతే అలంపూర్‌లో మాత్రం బిఆర్ఎస్ భారీ మెజారిటీనే సాదించగల్గింది. నియోజకవర్గాలలో ఓటమి, రాష్ట్రంలో అ ది కా ర ం కోల్పోవడంతో అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తల నుండి నేతల వరకు కాంగ్రెస్‌లోకి వలస బాట పట్టారు. ఇంకా ఎందరో కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దంగా ఉన్నా అక్కడినుండి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో వేచిచూసే ధోరణితో పాటు ఇతర పార్టీల్లోకి వెల్లేందుకు సిద్దంగా ఉన్నారు.

**ఆరెండు నియోజకవర్గాల్లోనూ ఎదురీతేనా?**

అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందిన రెండు అసెంబ్లీస్థానాల్లో ఈసారి బిఆర్ఎస్‌కు ఎదురీత తప్పదన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. ఇందులో భారీ మెజారిటీ సాదించడానికి కృషి చేసిన నేత ఎంపి ఎన్నికల్లో అంతగా సహకరించేందుకు విముఖత చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబందించి జరుగుతున్న ప్రచారం మేరకు దశాబ్దాలుగా నియోజక వర్గాన్ని శాసిస్తున్న సదరు నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గె లుపొందితే నియోజకవర్గంలో మరో బలమైన గ్రూపు తయారయ్యే ప్రమాదం ఉందన్న భావనతోనే పెద్దగా పట్టించుకోకుండా ఉండే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇక మరో నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు వచ్చిన మెజారిటీ రాకపోగాతగ్గే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కుటుంభ పరంగా జరిగినట్లు చెపుతున ఎత్తుగడలు ఈసారి ఉండే అవకాశం లేదనితెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయంలో పరోక్షంగా సహకరించారని చెపుతున్న ఇతర పార్టీ నేతపై విమర్శలు వెల్లు వెత్తడం తన స్వంత నియోజక వర్గంలో పార్టీకి డిపాజిట్టు కూడా తెచ్చుకోలేక పోయారన్న అపవాదును ఎదుర్కుంటున్న పరిస్థితిలో ఈ సారి అలాంటి ఓట్ల మార్పిడికి అవకాశం గానీ అవసరంగానీ లేదంటున్నారు. దీంతో ఈసారి ఇక్కడ బిఆర్ఎస్ పరిస్థితి గడ్డుగా మారే అవకాశాలున్నాయన్న భావన సర్వత్రా వ్యక్త మవుతుంది.

**ఓడిన చోట మార్పు కష్టమేనా?**

ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటమిపాలయిన బిఆర్ఎస్ కల్వకుర్తిలో మూడవ స్థానంలో వెనక బడి పోయింది. అక్కడ నాయకత్వలోపం, పార్టీనుండి బలమైన నేతలు కాంగ్రెస్‌లోకి వెల్లడంతో గతంలోకన్నా పార్టీ మరింత బలహీన పడ్డట్లు తెలుస్తుంది. ఈ ఎన్నికల్లో మూడవ స్థానంనుండి కనీసం రెండవస్థానానికి చేరుకోవడంకూడా కష్టంగానే ఆపార్టీ నేతలు భావిస్తున్నారు. ఇక భారీ తేడాతో ఓటమిపాలయిన కొల్లాపూర్ , అచ్చంపేట నియోజకవర్గాల పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండే అవకాశాలు తక్కువేనంటున్నారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే అరాచకాలతో విసిగిపోయిన జనంఆనాటి చేదుజ్ఞాపకాలనుండి బయట పడ్డ దాఖలాలు లేవు. పైగా

మిగతా 2లో

### పార్లమెంటు ఎన్నికల పోలింగ్
# సమయం పొడగింపు
### - జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సమయాన్ని పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్ నేడు ఒక పకటనలో తెలిపారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా పౌరులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పోలింగ్ సమయాన్ని ఇంతకు క్రితము ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటే, ప్రస్తుతం దీనిని ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు పొడిగించి పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ కల్పించిన ఇట్టి అవకాశాన్ని పౌరులందరూ సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

---

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమ మద్యం పట్టివేత



**మాగనూరు మేజర్ న్యూస్:** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళంకేరి గ్రామం మాగనూరు మండలనికి చెందిన జి నర్సిములు అనే వ్యక్తి అక్రమంగా లిక్కర్ తరలిస్తుంటే మక్తల్ శివారులో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 31.200 లీటర్ల 7680/- విలువగల లిక్కర్ పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని తెలిపారు. మక్తల్ యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా లిక్కర్ తరలిస్తున్న నర్సిములు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లరాదని మద్యం, బంగారం, ఇతర విలువైన వస్తువులను రవాణా చేయరాదని ఒకవేళ అలా చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### ఈ.వి.యం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో
# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
### నాగర్‌కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఈనెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు ఈ.వి.యండిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నాగర్‌కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి సూచించారు. గురువారం మధ్యాహ్నం ఎన్నికల సాధారణ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తో కలిసి వనపర్తి లోని చిట్యాల మార్కెట్ యార్డు గోదాములో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటరును పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలింగ్ సిబ్బందికి ఇవ్వాల్సిన మెటీరియల్, రూట్ వారీగా వితరణకు అవసరమైన స్థలం, భోజన ఏర్పాట్లు , తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారికి సూచించారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు 19/78, 20/78 ను సందర్శించి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పిస్తున్న కనీస మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కనీస సౌకర్యాల పై సంతృప్తిని వ్యక్తం చేశారు. సమీకృత కార్యాలయాల సముదాయం లోని సమీకృత కంట్రోల్ రూం ను పరిశీలించారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాల తనిఖీలను వీడియో ద్వార పరిశీలన, మీడియా ప్రచారాలు రికార్డు చేసేందుకు ఏర్పాటు చేసిన టి.వీలు, సి.విజిల్ యాప్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిశీలన పరిష్కారాలు తదితర ఏర్పాట్లను ఒకేచోట కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేయడం పై సంతృప్తి నీ వ్యక్తం చేశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కేంద్రంలో రిజిష్టర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో చేయనున్న ఏర్పాట్లు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్ల పై ఎన్నికల పరిశీలకులను వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమీకృత కంట్రోల్ రూం లో ఏర్పాట్లు, పర్యవేక్షణ విధానాన్ని పరిశీలకులకు వివరించారు.

***సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) రెండవ విడత ర్యాండా మైజేషన్ ప్రక్రియ పూర్తి..*** వనపర్తి ఐ.డి. ఒ.సిలోని ఎన్.ఐ.సి కేంద్రంలో సాధరణర పరిశీలకులు రుచేష్ జైవన్షి ఆధ్వర్యంలో వనపర్తి, గద్వాల జిల్లాలకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్‌లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ సమక్షంలో రెండవ విడత ర్యాండమై జేషన్ ప్రక్రియ ను పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, గద్వాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అపూర్వ చౌహాన్, డి.ఎస్పీ వెంకట రమణ, ఇతర పోలింగ్ సిబ్బంది ఎన్నికల పరిశీలకుల వెంట ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన జి కురుమన్న గురువారం రోజున మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గ దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగసానిపల్లి గ్రామ అధ్యక్షులు శ్రీనువాసులు మరియు చిన్న గోవిందు చేతుల మీదుగా మృతుడి భార్యా గొల్లవాలా శివాల కొడుకు గొల్లవాలా చరణ్ కు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జె ఆశన్న ,మాజీ సర్పంచ్ ముత్త ఈశ్వరయ్య , నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు గ్రామ నాయకులు బాల బ్రహ్మం,రాజశేఖర్,పరుశరామ్, నరసింహ, మరియు శేఖర్, మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ హుండి లెక్కింపు : హుండి ఆదాయం రూ.8,26,978



**చారకొండ: మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సిర్సనగండ్లలోని అయోధ్యనగర్ (గుట్ట) లో రెండవ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం లో ఏప్రిల్ 16 నుంచి 22 వరకు జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ హుండిని గురువారం లెక్కించారు. ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఆలయ ఈవో స్వర్గం ఆంజనేయులు, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వీణధరి, మేనేజర్ నిరంజన్ల ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి, పోచమ్మ, మైసమ్మ దేవాలయాల హుండిని లెక్కించారు. హుండీల ద్వారా ఆలయానికి రూ.8,26,978,300 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు తెలిపారు. 2023లో జరిగిన ఆదాయం కంటే రూ. 4,19,281 తక్కువగా వచ్చినుట్ల తెలిపారు. ఎండల తీవ్ర ప్రాభవం వల్ల భక్తులు తగ్గడంతో ఆదాయం తక్కువగా వచ్చినట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు దేరం మురళీధర్ శర్మ, దేరం ల క్ష్మణశర్మ, దేరం కోదండరామశర్మ, దేరం వేణుశర్మ, దేరం గోపి శర్మ, దేరం ప్రవీనశర్మ, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని గుర్రకొండ పుట్టపల్లి గోపులాపూర్ తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్.అరవింద్ కుమార్ రెడ్డి గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామంలో ఇతర పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకొని జాయిన్ అయ్యారు. గురుకొండ గ్రామంలో వార్డు మెంబర్ సభ్యులు. హనుమంతు వారితో పాటు ఇతర కార్యకర్తలు కాంగ్రెస్ కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర మండల అధ్యక్షులు అంజలి రెడ్డి గ్రామ సర్పంచ్ ఉషనప్ప.. కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిస్థితి చక్క బడేనా?

(మొదటిపేజీ తరువాయి)

ఆపార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరిపోవడం కూడా పార్టీకి నష్టం కల్గించే అంశంగానే భావిస్తున్నారు. కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యేపై అక్కడి కార్యకర్తల్లోనే తీవ్ర అసంతృప్తి ఉంది. చుట్టపు చూపుగా నియోజకవర్గానికి వచ్చిపోతుంటాడని, ఫోన్‌లో సైతం అందుబాటులో ఉండడన్న భావనతో పార్టీ కోలుకునే పరిస్థితి లేదన్న భావన సర్వత్రా వ్యక్త మవుతున్నది.



ఇక నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలో విచిత్ర పరిస్థితి నెలకొంది.నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఓటమి తర్వాత పార్టీ మారెందుకు చేసిన యత్నాలు బహిరంగ రహస్యం. మండలాల వారిగా కార్యకర్తల సమావేశాలు పెట్టి మరి తాను పార్టీ మారుతున్నట్లు తన వెంట వచ్చేవారు రావచ్చులేదా ఇష్టం ఉన్నపార్టీలోకి వెల్ల వచ్చని చెప్పినట్లు జరిగిన ప్రచారంతో కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. తాము మాజీని నమ్మి ఆయన కోసం ఎతగానో పనిచేస్తే చివరికి తమను వదిలిపెట్టి ఇతరపార్టీలో చేరేందుకు పై స్థాయిలో ప్రయత్నించడం ఆయన స్వార్థం ఆయన చూసుకుంటే తమ పరిస్థితి ఏంటన్న ఆందోళన కూడా వ్యక్త మయింది. నాగర్‌కర్నూల్ బిఆర్‌ఎస్‌లో మాజీ ఎమ్మెల్యే మర్రి మినహా బలమైన నాయకుడు ఎవ్వరూ లేకపోవడం, చివరిక్షణంలో కారెక్కి మరో ఓటమిని అపఖ్యాతి మూట గట్టుకున్న సీనియర్ రాజకీయ నేత నాగంజనార్ధన్‌రెడ్డి అప్పుడప్పుడూ ప్రెస్‌మీట్‌కు తప్ప బహిరంగ కార్యకలాపాలు ,ప్రచారాలలో పాల్గొన లేని పరిస్థితితో క్యాడర్ అయోమయంలో పడిపోయింది.దీంతో పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా అక్కడ అవకాశంలేని వారు మరోపార్టీలోకి వెల్లేందుకు యత్నిస్తున్నారన్నది, కొందరు ఇప్పటికే ఇతర పార్టీలో చేరిపోవడం కూడా బహిరంగ రహస్యం. బిఆర్‌ఎస్‌ను నమ్ముకుంటే మాజీ ఎమ్మెల్యే ఎంతకాలం ఈ పార్టీలో ఉంటాడో తెలియనిపరిస్థితి, ఎంపి ఎన్నికల్లో పోటీ చేసే నేత గెలుపోటములపై ఎవ్వరూ గ్యారంటీ ఇవ్వలేని స్థితిలో ఇక్కడ తమకు ఏదైనా కష్టం వస్తే పట్టించుకునే దిక్కులేకుండా పోతుందన్న భయాందోళనలో బిఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నేతలు కార్యకర్తలున్నారు. ఇక వనపర్తిలో సైతం అక్కడ మాజీ మంత్రిపై ఉన్న తీవ్ర వ్యతిరేత, ఆయన మాట తీరు ,అహంభావం వల్ల క్యాడర్‌లో అసంతృప్తి ప్రజల్లో ఉన్న వ్యతిరేకత వెరసి తిరిగి కాంగ్రెస్‌కు వచ్చిన భారీ మెజారిటీని క్రాస్‌చేసేంత ఓట్లు రాబట్టడం అంత సులవేం కాదంటున్నారు.

**ఏ వ్యతిరేకత ఎక్కువ ప్రభావంచూపనుంది..**

నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఐదు సెగ్మెంట్లలో బిఆర్‌ఎస్ మాజీ ప్రతినిధులపై తీవ్ర వ్యతిరేకత,మరో నియోజక వర్గంలో తటస్థత, ఇంకో నియోజకవర్గంలో పరోక్ష మద్దతు కరువైన పరిస్థితిలో బిఆర్‌ఎస్ అభ్యర్థి విజయం ఏమేరకు సాధ్యమన్న ప్రశ్న ఉదయిస్తున్నది. ప్రస్థత కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ప్రజలు మోస పోయారని, రైతు బంధు ఇవ్వలేదని పించన్లు పెంచలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు వచ్చేసిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్‌ఎస్ దాడి చేస్తున్నది. దశాబ్దకాలం బిఆర్‌ఎస్‌నేతల అహంకారపూరిత ధోరణి, అవినీతి, దౌర్జన్యాలు, ఆక్రమణలు ఒకవైపు, ఐదునెలల కాలంలో కాంగ్రెస్ పాలనవైఫల్యం అంటూ జరుపుతున్న ప్రచారం మరోవైపు ప్రజలు పాత చేదు అనుభవాలు పరిగణలోకి తీసుకుంటారా ?ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఓటింగ్‌కు వెల్లే సమయంలో గుర్తు పెట్టుకుంటారా? చూడాల్సి ఉంది.

## పంట కోత ప్రయోగము నిర్వహించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) గరీమ నరుల

### -పంటల యొక్క దిగుబడి అంచనా వేసిన ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గురువారము నారాయణపేట జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) గరీమ నరుల ఆధ్వర్యంలో వరి పంటపై పంట కోత ప్రయోగాలను దామరగిద్ద మండలంలోని గత్ప గ్రామంలో సర్వేనెంబర్ 64/5 లోని ఆశప్ప కుమారుడు బి.చిన్న హన్మంతు పంట పొలంలో నిర్వహించడం జరిగినది. ఇట్టి పంట కోత ప్రయోగానికి ముఖ్య ప్రణాళిక అధికారి జి. జీవరత్నం హాజరై పర్యవేక్షించినారు.పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను యాదృచ్చికంగా 5 మీటర్ల పొడవు 5 మీటర్ల వెడల్పుతో 25 చదరపు మీటర్లలో వరి పంట దిగుబడి అంచనా కొరకు పంట కోత ప్రయోగము నిర్వహించడము జరిగినది. రైతు దొడ్డు రకానికి చెందిన 1010 వరి విత్తనములను ప్రైవేటుగా కొని వాడినట్లు అధికారులకు తెలిపినారు. అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) గరీమ నరుల అధికారులతో మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొన్నారు. పంటకోత ప్రయోగాలను చేపట్టడం ద్వారా వివిధ పంటల దిగుబడులను అంచనా వేయవచ్చని తెలుసుకొన్నారు మరియు రైతులు పంట భీమను చేసుకున్నట్లైతే పంట దిగుబడి నష్టపోయినప్పుడు రైతులకు పంట నష్టాన్ని పంట బీమా ద్వారా చెల్లించుట జరుగుతుందని తెలిపారు. ముఖ్య ప్రణాళిక అధికారి జి. జీవరత్నం మాట్లాడుతూ రైతులు పంట దిగుబడి అంచనా ప్రయోగంలో నిర్వహించేందుకు వచ్చిన ప్రాథమిక కార్యకర్తలకు ప్రభుత్వ అధికారులకు సహకరించవలయునని మరియు పంటలకు వినియోగించిన నీటి వనరులు, విత్తనములు, సేంద్రియ, రసాయనిక ఎరువులు, సస్యరక్షణకై వినియోగించిన మందులు తదితర సమాచారము అన్ని వివరములు సరిగ్గా తెలియపరచవలసిందిగా రైతులకు వివరించారు. పంటకు ఖర్చు చేసిన వివరములు మరియు పంట వినియోగ వివరములు రైతులను అడిగి తెలుసుకుని పంట దిగుబడి అంచనా ప్రయోగముల ప్రాముఖ్యతను వివరించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ బి. నర్సిములు, ఎం.పీ.ఎస్.ఓ యాగంటి, నసీరుద్దీన్, ఎ.ఇ.ఓ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

### - చైల్డ్ హెల్ప్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్,నర్సిములు



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పని చేస్తున్న గ్రామస్తులకు జిల్లా బాలల సంరక్షణ విభాగం నిర్వహించిన అవగాహన సదస్సులో భాగంగా,బాలల రక్షణ సంరక్షణ కోసం డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఎల్లవేళలా పనిచేస్తుందని పిల్లలకు ఏ సమస్య ఉన్నా మా ముందుకు తీసుకురావాలని చైల్డ్ హెల్ప్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నర్సిములు,బాలలు సంబంధించిన హక్కుల గురించి మాట్లాడుతూ బాలల హక్కులు వారు పూర్తిగా వినియోగించుకునేలా చేయాలి అని బడి ఈడు పిల్లలు బడిలో ఉండేటట్టు చూసే బాధ్యత మనందరిది అని చదువుతొనే అభివృద్ధి జరుగుతుందని బాల్య వివాహాలు,బల కార్మికుల మొదలగు కారణాల వల్ల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని అటువంటి వారి గురించి మాకు సమాచారం అందిస్తే మేము వాళ్ళు చదువు కొనసాగేలా చూస్తాం అన్నారు.అలాగే 1098 నంబర్ అనేది 24 గంటలు పని చేస్తుంది అని,18 సం లోపు పిల్లలు సమస్యలో వుంటే ఎవరైనా 1098కి కాల్ చేసి చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి అని,1098 పని చేసే విధానం గురించి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ విజయకుమార్ మాట్లాడుతూ...18సంవత్సరాల లోపు అమ్మాయిలు,21సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేయరాదు అని, అలా చేస్తే పిల్లల జీవితాలు అంధకారంలోకి నెటి వేయబడతాయని అది బాల్య వివాహము కింద పరిగణించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటారు అని,కేసు నమోదు చేస్తారని అన్నారు.బాల్య వివాహాలు అరికట్టడం మన అందరి బాధ్యత అని పిల్లలు స్కూల్ కి వెళ్లకపోయినా పిల్లలకు విద్య పైన ఆసక్తి లేకపోయినా పిల్లల దృక్పథం సానుకూలంగా లేకపోయినా కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకొచ్చే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు.

## ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ ఇంటర్ బోర్డు కమిషనర్ శృతి ఓఝా ఆదేశాలతో నాగర్ కర్నూల్ జిల్లా డిఐఈఓ వెంకటరమణ సూచనల మేరకు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వివిధ సబ్జెక్టులో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు (రెమిడీయన్ క్లాసెస్) నిర్వహిస్తున్నామని కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు మండే ఎండల్లో సైతం విద్యార్థుల శ్రేయసు కోసం, ప్రభుత్వ కళాశాలల బలోపేతంకై బాధ్యతగా రెమెడియన్ క్లాసెస్ (ప్రత్యేక తరగతులు) తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని మే 24 నుండి జరగబోయే ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ ఫలితాలతో రికార్డు బ్రేక్ చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు, కళాశాల అధ్యాపకులు సదానంద గౌడ్, మల్లేష్, మహబూబ్ అలీ, రాజేష్ జుబేర్, బాల్ రాజ్ తదితరులు ఉన్నారు.

## చలివేంద్రం ఏర్పాటుచేసిన గద్దె గూడెం నవీన్



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** కూరగాయల శాంతమ్మ జ్ఞాపకార్థంతో ఆమె మనవడు గద్దె గూడెం నవీన్ కుమార్ మండల కేంద్రమైన కోయిలకొండలో కుటుంబ సభ్యులతో కలిసి చలివేంద్రం ఏర్పాటుచేసి ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు, ప్రయాణికులకు అందుబాటులో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయన్న, నాగరాజు, బాలరాజు, నందు టైలర్, వెంకటయ్య, రాజు, బాబ్జి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు రోజుకు ఒక దాత సహాయం చెయ్యాలనినిర్ణయించుకున్న వంకేశ్వరం గ్రామస్తులు



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం వంకేశ్వరం గ్రామంలో ఈరోజు ఉపాధి హామీ కూలీలకు అలసిపోయినప్పుడు కాసేపుసేద తీర్చుకోవడానికి టెంటు అంబలి,మజ్జిగ ఫీల్డ్ అసిస్టెంట్ మోటమారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్కచేను జెట్టెప్ప హాజరై తన సొంత ఖర్చులతో అంబలి, మజ్జిగ పంపిణీ చేశారు.ఎల్కచేను జెట్టెప్ప మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ఎండలో పని చేస్తున్నందున వారికి వడదెబ్బ లాంటి ఆనారోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.ఈ లాంటి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నెల్లికంటి శివ, ఒద్నాల హరికృష్ణ, జెట్టిగోని వీరేష్, ఎస్ శ్రీశైలం, మాణిక్యం, సావిటి రాజేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కానుకుర్తి గ్రామంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ సౌజన్యంతో జిల్లా యువజన క్రీడా అధికారి శెట్టి వెంకటేష్ ఆదేశానుసారం మండలంలోని యువకులకు క్రీడాకారులకు ఉచితంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలలో శిక్షణను ఇస్తున్నట్లు కోచ్ చెన్నారం వెంకటప్ప తెలిపాడు ఈ శిక్షణ శిబిరం మే 1 నుండి 31 వరకు ఉంటుందని ఆసక్తి గల క్రీడాకారులు శిబిరాన్ని సద్వినం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తారని కొనియాడారు

# ఎన్నికల అక్రమాలకు 'సి విజిల్' చెక్

## - యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు - గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న అధికారులు




**లింగాల, మేజర్ న్యూస్:** అయిదేళ్లకు ఒకసారి నిర్వహించే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాజకీయ పార్టీలు అక్రమాలు, ప్రలోభాలకు తెరతీసి గెలుపు కోసం ఎన్నో ప్రయత్నాలు సాగిస్తుంటారు. వాటిని అడ్డుకునేందుకు ఎన్నికల సంఘం చేసే ప్రయత్నాలు కత్తిమీద సామే అవుతున్నాయి. ఎన్ని రకాలుగా అడ్డుకట్ట వేయాలని ప్రయత్నించినా ఏదో ఒక రూపంలో వారు అనుకున్న రీతిలో ప్రలోబాలకు పెద్దఎత్తున పాల్పడుతూనే ఉన్నారు. అయితే ఈసారి ఎన్నికల సంఘం సాంకేతికను వినియోగిస్తూ అక్రమాలను, ప్రలోభాలను అడ్డుకోవాలని యోచిస్తోంది. నిబంధనల సక్రమ అమలుకు ప్రజల భాగస్వామ్యం తీసుకుంటోంది. ఐదేళ్ల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఎన్నికల్లో జరిగే ఎలాంటి ఉల్లంఘనలైనా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే యంత్రాంగం చర్యలకు ఉపక్రమిస్తారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ఉన్న వారు ప్లే స్టోర్ నుంచి సీ విజిల్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా సులభంగానే ఫిర్యాదు చేయవచ్చు. ఫోన్‌లో యాప్ డైన్‌లోడ్ చేసుకున్న తర్వాత లొకేషన్ ఆన్ చేసి ఉల్లంఘనల ఫొటో, వీడియో, ఆడియోను యాప్‌లో అప్‌లోడ్ చేసి ఫిర్యాదు చేయాలి. ఎన్నికల నియమావళి ప్రకారం ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం, మత్తు పదార్థాలు, డబ్బు, ఇతర వస్తు సామగ్రి పంపిణీ, ఓటర్ల తరలింపు, అనుమతి లేకుండా వాహనాల వినియోగం, గడువు ముగిసిన తర్వాత ప్రచారం, ఓటర్లను భౌతికంగా, మానసికంగా భయపెట్టడం తదితరాలపై ఫిర్యాదు చేసుకునే వీలుంటుంది. అందుబాటులో టోల్ఫ్రీ నంబరు 1950షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు (ఎంసిసి) బృందాలు రంగం లోకి దిగాయి. ఎక్కడైనా, ఎవరైనా నియమావళిని అతిక్రమిస్తుంటే.. ఈ బృందాల దృష్టికి తీసుకురావచ్చు. అందుకోసం 1950 టోల్ ఫ్రీ నంబరును ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా వెళ్లే ఫిర్యాదులను జాతీయ, రాష్ట్రస్థాయిలో రోజూ సమీక్షిస్తారు. దేశవ్యాప్తంగా ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయొచ్చు. 22 భాషలకు సహకరిస్తుంది. భాషను ఎంచుకుని ఫిర్యాదు చేయడంతో పాటు దరఖాస్తులకు సంబంధించిన విజ్ఞప్తులు, ఓటరు లిస్టులో మీ పేరు ఉందో? లేదో? చూసుకోవచ్చు. అప్‌లోడ్ చేసిన ఫిర్యాదుపై వంద నిమిషాల వ్యవధిలో చర్యలు తీసుకునేలా యాప్ రూపొందించారు. మొదటి అయిదు నిమిషాల్లో జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందిస్తారు. తర్వాత 15 నిమిషాల వ్యవధిలో తనిఖీ బృందం సంబంధిత ప్రాంతానికి చేరుకుంటుంది. అనంతరం 30 నిమిషాల వ్యవధిలో ఫిర్యాదుపై చర్యలకు సిఫార్సు జరుగుతుంది. 50 నిమిషాల వ్యవధిలో రిటర్నింగ్ అధికారి ఫిర్యాదును పరిష్కరిస్తారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకునేలా ఎన్నికల సంఘం విస్తృత ప్రచారం చేపడుతోంది. గ్రామాలలో అధికారులు సి విజిల్ యాప్ పై అవగాహన కల్పిస్తున్నారు

# లక్ష మందితో రాహుల్ సభ : 5న నడిగడ్డకి రానున్న రాహుల్ గాంధీ



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఐదో తారీకు రాహుల్ గాంధీ. రేవంత్ రెడ్డి ఎర్రవల్లి మండల కేంద్రంలోని లింగమన్న స్టేడియంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఏఐసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తెలిపారు గద్వాల్ నియోజకవర్గం అలంపూర్ నియోజకవర్గం వనపర్తి నియోజకవర్గం కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు వస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి నడిగడ్డకు రావడం నడిగడ్డ ప్రజలు చేస్తున్న అదృష్టం అన్నారు. రాహుల్ గాంధీ పదవ బెటాలియంలో హెలికాప్టర్ ద్వారా ల్యాండింగ్ ఐ అక్కడ నుంచి సభా ప్రాంతానికి చేరుకుంటా రన్నారు. జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ నడిగడ్డ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్తోనే అన్నారు రాష్ట్రంలో కాకుండా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు ఎర్రవల్లిలోని సభ ప్రాంగణానికి ఐదో తారీకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ అభిమానులు తరలిరావాలని కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి మాట్లాడుతూ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఎర్రవల్లి చౌరస్తాలో జరిగే భారీ బహిరంగ సభకు అలంపూర్ గద్వాల్ వనపర్తి కొల్లాపూర్ నుంచి లక్ష మందితో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ నాయకులు యువజన కార్యకర్తలు గ్రామస్థాయి నుండి భారీ బహిరంగ సభకు వచ్చిందంగా తరలిరావాలని తుక్కుగూడలో ఐదు గ్యారెంటీలను అమలు చేశారని ఆరోగ్యారెంటీ ఈ సభలోనే ప్రస్తావిస్తారని తెలిపారు నడిగడ్డలోని ఇరిగేషన్ ఆడియో తుమ్మెళ్ళ చివరి ఆయకట్ట వరకు నీళ్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అని అన్నారు గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రకటన ప్రస్తావిస్తారన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. సభ స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ నాయకులు జోగుల రవి. నీలి శ్రీనివాసులు. మధు నాయుడు. మెడికల్ మదిలేటి కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీఎం పర్యటన సభాస్థలి హెలిపాడ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి పర్యటన సందర్భంగా కొత్తకో టలో కార్నర్ మీటిం గ్ నిర్వహించే కొత్త కోట చౌరస్తాను, హెలిప్యాడ్, విఐపి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు, సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పరిశీలించారు. అనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి, డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సి.ఐ రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ఎస్.ఐ మంజునాథ్ రెడ్డి ఉన్నారు.

## ఎస్బిఐ కస్టమర్ సర్వీస్‌ను ప్రారంభించిన బ్యాంకు మేనేజర్ శౌర్య



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** అమ్రాబాద్ మండలం మున్ననూరు ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ శౌర్య, సిబ్బంది ఆధ్వర్యంలో మన్ననూర్ ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. నిర్వాహకులు కొర్రపాటి సరిత తదితరులు పాల్గొన్నారు. వినియోగ దారులకు సరైన సేవలు అందించాలని, రిజిస్టర్‌లు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ప్రజలు ఈ సేవలను వినియో గించుకోవాలని అమౌంట్, నగదు జమ, విత్ డ్రా, పాస్‌బుక్ ప్రింటింగ్, ఇన్స్యూరెన్స్ తదితర సేవలు కస్టమర్ సర్వీస్ సెంటర్ వద్ద నిర్వహించుకోవాలని మేనేజర్ శౌర్య కోరారు.

## పెంట్లవెల్లి మండల కేంద్రంలో జటప్రోలు గ్రామంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ



**పెంట్లవెల్లి, మేజర్‌న్యూస్:** గురువారం పెట్లవెల్లి మండల కేంద్రంలో జటప్రోలు గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించు కునేందుకు వీలుగా వారి పోలింగ్ కేంద్రం, బూత్‌ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్‌లను ఎన్నికల అధికారులు బుధవారం పంపిణీ చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారులు, పెంట్లవెల్లి మండల ఎమ్మార్వో హిమబిందు ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులు బి.ఎల్.వో చెన్నమ్మ, జూనియర్ అసిస్టెంట్, రజిత, కల్పన ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు.

## అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

### - కాలు తొడలో గుచ్చుకున్న చెట్టుకొమ్మ

### - పరిస్థితి విషమం కర్నూల్‌కు తరలింపు





**మనవపాడు మేజర్‌న్యూస్:** చెట్టు కొమ్మ కాలు తొడలో గుచ్చుకుని ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘ టన గురువారం చోటుచేసు కుంది. స్థానికుల కథనం ప్రకారం మనవపాడు మండ లం మద్దూరు గ్రామానికి చెందిన మాలిక్ (28) రోజు మాదిరిగానే ట్రాక్టర్లో ఇసుక తీసుకొని మానపాడు గ్రామం వైపు తరలిస్తుండగా అమర వాయి గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో మాలిక్ (28) కాలు తొడ భాగంలో చెట్టు పైకొమ్మ గుచ్చుకుంది. తీవ్రంగా గాయ పడి 15 నిమిషాల పాటు నొప్పిని భరిస్తూ కేకలు వేషా డు. అక్కడే ఉన్న స్థానికులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందు కున్న ఎస్ఐ చంద్రకాంత్ మానవపాడు గ్రామస్తులు హుట హుటిన సంఘటన స్థలంకు చేరుకుని కట్టెలు కోసే రంపమ్ తెచ్చి తొడలో ఇరుక్కున్న చెట్టుకొమ్మను అలాగే ఉంచి అటు ఇటు కోశారు. కాలు తొడల ఇరుక్కున్న చెట్టుకొమ్మ తీయడానికి ఎంత ప్రయత్నిం చినా బయటకి రాకపోవడంతో హుటా హుటిన మానోపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉందని మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని స్థానికులు తెలిపారు

# పారదర్శకంగా ఈ.వి.ఎం. యంత్రాల ఎఫ్.ఎల్.సి నిర్వహణ

### - ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనంగా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎంల) ఫస్ట్ లెవెల్ చెకింగ్ కోనసాగుతున్న ప్రక్రియను తనిఖీ చేసిన సాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, గురువారం జిల్లా లో పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరములో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ప్రక్రియనును ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,సాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీలతో కలిసి పరిశీలించారు. ఈవీఎం, వివి ప్యాట్, బ్యాలెట్ బాక్స్‌ల పనితీరును %జుజ×ూ% ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 19 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నందున పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు, రెండు (2 )బ్యాలెట్ యూనిట్ ల అవసరం వున్నందున, అదనపు ఇవిఎం లను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు అదనంగా బ్యాలెట్ యూనిట్స్ 1300 వచ్చాయని, వాటికీ మొదటి లెవల్ చెకింగ్ చేయడం జరుగుతుందని, రెండు రోజుల్లో ఈవీఎంల తనిఖీ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఎఫ్ఎల్‌సి ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్‌పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తూ.చ తప్పకుండ పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్, సీతరామారావు,ఎన్నికల సిబ్బంధి పాల్గొన్నారు

### అయిజ పెదవాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోతే

# సామూహిక ఆమరణ నిరాహార దీక్షలకైనా సిద్ధం

### - అయిజ అఖిలపక్ష కమిటీ హెచ్చరిక





**ఐజ మేజర్ న్యూస్ :** గురువారం ఐజ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉన్న సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో ఐజ పెదవాగుపై బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘ నాయకులు, దళిత సంఘాలు, కుల సంఘాలు, రైతు సంఘాలు ఏకతాటిపై వచ్చి ఐజ పెదవాగుపై బ్రిడ్జి నిర్మించకపోతే తీవ్ర పోరాటానికి సిద్ధమని ప్రకటించారు. గతంలో ఐజలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో అందరం కలిసికట్టుగా పోరాడమని అనేక విజయాలు సాధించామని ఇప్పుడు కూడా బ్రిడ్జి నిర్మించే పోరాటంలో పనిచేయుటకు సిద్ధమని తీర్మానించారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఒకే మాట ఒకే బాటగా ఈ సమస్యపై ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. ప్రజాప్రతినిధులు ఎవరైనా ఐజ ప్రజల బాధలు దృష్టిలో ఉంచుకొని పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. తాత్కాలిక పరిష్కారం చూప కుండా, బ్రిడ్జి పూర్తి నిర్మాణం బీటీ రోడ్డుతో సహా వేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని వక్తలు అధికారులకు సూచించారు. అన్ని పార్టీల నాయకులు దయచేసి బేషాజాలు వదిలి ప్రజల కోసము, బ్రిడ్జి సమస్య పరిష్కారం కొరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమని అఖిలపక్ష కమిటీ సమావేశంలో కమిటి పిలుపునిచ్చి%శీ%ది. ఈ సమస్య పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆమరణ నిరాహార దీక్షకు చేయడానికి కూడా వెనుకాడమని ఈ సందర్భంగా వక్తలు తీర్మానించారు. మొదటి దశలో సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి వచ్చే సోమవారం రోజు కలెక్టర్ గారికి కమిటీ వినతి పత్రం ఇవ్వాలని కమిటి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈనెల 20వ తేది వరకు ప్రభుత్వమునకు సమయం ఇచ్చి ఆ తర్వాత ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని అఖిలపక్ష కమిటీ సభ్యులుతెలియజేశారు. కనుక ఐజ మండల ప్రజలు బ్రిడ్జి ప్రారంభం అయ్యే వరకు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు

## కేజీబీవీ కాలేజీల జిల్లా టాపర్ లింగాల విద్యార్థిని సింధుకు సన్మానించిన జిల్లా కలెక్టర్



**లింగాల, మేజర్ న్యూస్:** ఇష్టపడి చదివితే ఎంతటి ఉన్నత లక్ష్యాన్ని సులువుగా సాధించవచ్చునని మండల కేంద్రమైన లింగాలలోని కేజీబీవీ కళాశాల విద్యార్థిని సింధు నిరూపించింది. ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తాచాటుతూ కేజీబీవీ కాలేజీలో కెల్లా జిల్లా టాపర్ గా నిలిచిన భాషమోని సింధును అభినందిస్తూ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోని అవుసలికుంట గ్రామానికి చెందిన నిరుపేద బాషమోని బిచయ్య కూతురైన సింధు లింగాలలోని కేజీబీవీ కళాశాలలో బైపీసీ చదువుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుచుతూ1000 మార్కులకు గాను 944 సాధించి జిల్లా స్థాయి కేజీబీవీ విభాగంలో మొదటి ర్యాంకు సాధించింది. బాలికల విద్యా ప్రమాణాలను పెంచేందుకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకుని చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు లోను కాకుండా అధ్యాపకుల మార్గ నిర్దేశంలో చదివితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని ప్రణాళిక బద్ధంగా చదివితే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. సింధు చదువులో రాణించే విధంగా తోడ్పాటు అందించిన కేజీబీవీ ఎస్ ఓ శారద నేతృత్వంలోని బోధకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి గోవింద రాజులు, కేజీబీవీఎస్ఓ శారద తదితరులున్నారు. జిల్లాకు గర్వకారణంగా నిలిచిన సింధు సాధించిన ఘనత అందరికీ స్ఫూర్తిదాయకమని అవుసలి కుంట గ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న శ్రవణ్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఆయన ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**లింగాల, మేజర్‌న్యూస్:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరిగాయని వాటిని నియంత్రించేందుకు ప్రజలు, బ్యాంకు ఖాతాదారులు క్రమత్తంగా ఉండాలని సిఎఫ్ఎల్ కౌన్సిలర్ మన్సూర్ అన్నారు. గురువారం సొసైటీఫర్‌సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్త కుంటపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అమాయకులైన, సెల్‌ఫోన్ వాడకం పై అవగాహన లేని వినియోగదారుల ఖాతాలోంచి సైబర్ నెరగాళ్లు సొమ్మును సులువుగా కాజేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అపరిచితులు ఎవరైనా ఫోన్ చేస్తే ఓటిపిలు, ఆధార్ నంబర్ ఇతర ఏ వివరాలు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ రూపేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజీవ ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే

### - ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** బల్మూరు మండలం పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ రేణుకకి గత కొన్నాళ్లుగా తీవ్ర కడుపునొప్పి సమస్యతో బాధపడుతున్న రేణుక విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స ద్వారా కడుపులో ఉన్న సుమారు 3 కిలోల కణితిని తొలగించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. శాసన సభ్యుడిగా ఎన్నికైన నాటి నుంచి ఇప్పటి వరకు వరుసగా ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు స్వయంగా వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకి నమ్మకం కలిగిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ. మానవ సేవయే మాధవ సేవ అనే మాటను నిజం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందరికీ అందుబాటులో – మన అచ్చంపేటలో అనేఇతివృత్తంతో అచ్చంపేట ప్రజలకి నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు అని పలువురు ఎమ్మెల్యే అని ప్రశంసిస్తున్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు: ఎస్సై శేఖర్ గౌడ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కొరకే పోలీసు కవాతు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని, రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా గురువారం సాయంత్రం కోస్గి మండలంలోని సమస్యత్మక గ్రామాలైన బలభద్రయ్యపల్లి, హనుమాన్ పల్లి గ్రామలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐటిబిపి) కవాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోస్గి ఎస్సై శేఖర్ గౌడ్ మాట్లాడుతు లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని, ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### : డివైయస్ఓ, వెంకటేష్ శెట్టి





**మక్తల్, మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు మక్తల్ మండల పరిధిలోని చిన్న గోప్లాపూర్ గ్రామంలో ఈ నెల 2 న అథిలేటిక్స్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు, పిఈటి జయమ్మ తెలిపారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, మాట్లాడుతూ ఎండాకాలంలో బాలబాలికలు సమయాన్ని వృధా చేయకుండా క్రీడల్లో రాణించుటకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రభుత్వము ఏర్పాటు చేసిందని, బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని. అన్నారు. విశ్రాంత పిఈటి బి గోపాలం మాట్లాడుతూ బాల బాలికలు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని బాలబాలికలు వినియోగించుకొని క్రీడల్లో మెరుగైన శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించి గ్రామానికి కీర్తి ప్రతిష్ట పెంచాలని, క్రీడలకు, క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తానని విశ్రాంత పిఈటి బి గోపాలం అన్నారు.కోచ్ పిఈటి జయమ్మ మాట్లాడుతూ అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఈ నెల 30 వరకు కొనసాగుతుందని, ప్రతిరోజు ఉదయము 6 నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు కొనసాగుతుందని, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని అథ్లెటిక్స్ క్రీడల్లో శిక్షణ పొందాలని, అలాగే క్రీడా పాఠశాల కొరకు 4వ తరగతి, 5వ తరగతి బాల బాలికలకు క్రీడా పాఠశాలకు సంబంధించిన క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ ఇచ్చి, క్రీడా పాఠశాలకు పంపుతామని, ఈ శిక్షణా శిబిరంలో మొదటి రోజు 52 మంది బాలబాలికలు పాల్గొన్నారని, మొదటిసారిగా చిన్న గోపులాపూర్ గ్రామానికి వేసేవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఇచ్చినందుకు, జిల్లా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టికి, కోచ్, పిఈటి జయమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల బాలికల తల్లిదండ్రులు కృష్ణయ్య, అశోక్, లక్ష్మారెడ్డి, రమేష్, శ్రీహరి, నరేందర్, లక్ష్మన్న, పరుశురాం, హరికృష్ణ, తిరుమలేష్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బా కార్డులు క్రియేట్ చేసి ఎన్సిడి పోర్టల్ లో లింక్ చేయండి

### : ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు





**ఐజ మేజర్ న్యూస్ :** అబ్బ కార్డులు క్రియేట్ చేసి ఎన్ సి డి పోర్టల్ లో లింక్ చేయాలని ఎం ఎల్ హెచ్ పి, స్టాఫ్,ఏ ఎన్ ఎం లకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు ఆదేశించారు. గురువారం ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హేమ మానస ఆధ్వర్యంలో ఏఎన్ఎంలకు ఎం ఎల్ హెచ్ పి, స్టాఫ్ మరియు సూపర్వైజర్ క్యాడర్కు ఎన్సీడీ పై రివ్యూ మరియు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్స్ క్రియేషన్ మరియు లింకింగ్ సంబంధించిన వివరాలు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు వివరించారు. ప్రతిరోజు ఎన్సిడి ఫాలో చేస్తూ,ఆయుష్మాన్ భారత్ కార్డులు కూడా లింక్ చేసి ఎన్సీడీ సూపర్వైజర్ కు తెలిపాలని అన్నారు మరియు కావలసిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమానికి ఎన్సిడి కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్ మక్సూద్ పీహెచ్సీ సిబ్బంది ఎం పి హెచ్ ఈ ఓ ఓబులేష్, పర్వతాలు సూపర్వైజర్లు శోభారాణి శ్రీనివాసులు , మహేన్నేష్ వివిధ సబ్ సెంటర్ ఏఎన్ఎం లు పాల్గొన్నారు

# విద్యార్థుల చదువులు సమసమాజ అభివృద్ధి కోసం దోహదపడాలి

### - రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యార్థుల ఆలోచన విధానం ఉన్నతంగా ఉండాలని, తమ చదువులు సమసమాజ అభివృద్ధి కోసం దోహదపడాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్, జేవివి రాష్ట్ర నాయకులు జితేందర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించిన గాయత్రి, కళ్యాణి లను శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధన దిశగా విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉపాధి కల్పనతో పాటు సమాజంలో జరుగుతున్న దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా సమసమాజా స్థాపన కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ మహేష్, మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్లలో చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి

## - డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ముందస్తుగా ఏర్పాట్ల కోసం ఎన్నికల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ఇతర సంబంధిత వస్తువులతో పాటు అన్ని పీఎస్ (పోలింగ్ స్టేషన్‌లు) తప్పనిసరిగా మెడికల్ కిట్‌లు / హీట్ స్ట్రోక్ కోసం మందులు (ఓఆర్ఎస్ ప్యాకెట్‌లతో సహా) ఉన్న ప్రథమ చికిత్స కిట్‌లను సరఫరా చేయాలి. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తగిన సంఖ్యలో, స్థానాల్లో ఒక ప్రామాణిక కిట్‌ను రూపొందించి, సిద్ధం చేయాలని డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్ పేర్కొన్నారు.

● ***మెడికల్ కిట్ ..*** తగినంత సంఖ్యలో మెడికల్ కిట్‌లు / ప్రథమ చికిత్స వస్తు సామగ్రిని కలిగి ఉండేలా చూసుకోవాలి ఓటర్లు ,పోలింగ్ సిబ్బంది, అత్యవసర ఉపయోగం కోసం ప్రతి పోలింగ్ స్టేషన్ స్థానంలో గ్రామ స్థాయి ఆరోగ్య కార్యకర్త (ఆశా లేదా ఏదైనా ఇతర పారామెడికల్ వర్కర్) తో పాటు పట్టకార్లు / అంటుకునే టేప్ / రబ్బరు తొడుగులు పునరుజ్జీవన పరికరాలు / మాస్కులు ,శానిటైజర్లు మొదలైనవి అందుబాటులో ఉంచాలి. దీనికి సంబంధించి, డీఎంహెచ్‌వో జిల్లా ఎన్నికల అధికారి (డీఈవో)తో సంప్రదించి, మందుల యొక్క ప్రామాణిక జాబితా మరియు వినియోగదారు సూచనలను సిద్ధం చేయాలి. వేసవిలో, ప్రతి పోలింగ్ పార్టీకి వారి స్వంత ఉపయోగం కోసం అలాగే ఏదైనా ఓటరు కోసం ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్‌లు (ఓఆర్ఎస్) సరఫరా చేయబడతాయి. వడ దెబ్బ, హీట్ స్ట్రోక్ విషయంలో చేయవలసినవి ,చేయకూడనివి'పై హ్యాండ్-బిల్ తయారు చేసి, ప్రతి పోలింగ్ పక్షానికి సరఫరా చేయవచ్చు. నిర్జలీకరణం నుండి తమను తాము రక్షించుకోవడానికి తడి తువ్వాళ్లను తీసుకువెళ్లమని ఓటర్లకు ఒక విజ్ఞప్తిని జారీ చేయవచ్చు . మహిళా ఓటర్లు తీసుకురాకుండా ఉండమని సలహా ఇవ్వవచ్చు. వేడి వాతావరణంలో పిల్లలు వారితో పాటు పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు. డీఈవోతో సంప్రదించి, అవసరమైన పారామెడికల్ వ్యక్తుల జాబితాను సిద్ధం చేయాలని డీఎంహెచ్‌వోలు ఆదేశించారు. అటువంటి పారా మెడికల్ స్టాఫ్ మెంబర్ ప్రతి మొబైల్ పెట్రోల్ యూనిట్ , సెక్టార్ ఆఫీసర్‌తో పాటు వారి వాహనాల్లో అవసరమైన మందులతో పాటు వెళ్లాలి. ఇటువంటి మొబైల్ పెట్రోలింగ్ యూనిట్లు ప్రతి గంటకు ఒకసారి ప్రతి పోలింగ్ స్టేషన్‌ను తాకాలి. ప్రాధాన్యంగా, పోలింగ్ పార్టీలకు ఇవ్వబడిన ప్రథమ చికిత్స సౌకర్యాలతో పాటు అటువంటి సహాయం అవసరమైన ఏ ఓటరుకైనా తక్షణ వైద్య సహాయం అందుబాటులో ఉంటుంది. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక పారామెడికల్ సిబ్బందిని నియమించాలి. ఒకవేళ పోలింగ్ స్టేషన్ స్థానంలో పోలింగ్ స్టేషన్ సంఖ్య ఎక్కువగా ఉంటే, ఎక్కువ మంది పారా మెడికల్ సిబ్బందిని ఉంచవచ్చు. ఒక్కో లొకేషన్‌లో ఎన్ని పోలింగ్ స్టేషన్ల వివరాలు అన్ని కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి.

● ***జిల్లా మేజిస్ట్రేట్లు..*** పారామెడికల్ సిబ్బందికి తగిన శిక్షణ కూడా అందించవచ్చు.పోలింగ్ స్టేషన్‌లకు అవసరమైన వాటిని ఎలా చేయాలో తెలియజేసేందుకు వారిని నియమించారు. వేడి స్ట్రోక్ కేసులు, ఇతర లక్షణాలను నిర్వహించండి.

- అధిక శరీర ఉష్ణోగ్రత (103ళీ%ఖీ% లేదా అంతకంటే ఎక్కువ)

1. వేడి, ఎరుపు, పొడి లేదా తడి చర్మం 2. వేగవంతమైన, బలమైన పల్స్ 3.తలనొప్పి 4.మైకము 5.వికారం

6.గందరగోళం 7. స్పృహ కోల్పోవడం (పాస్ అవుట్) .ఒక వ్యక్తి హీట్‌స్ట్రోక్‌ను అనుభవిస్తున్నాడని మీరు అనుకుంటే, తక్షణమే వైద్య సహాయం తీసుకోండి. 108 లేదా మీ స్థానిక అత్యవసర సేవల నంబర్‌కు కాల్ చేయండి. అత్యవసర చికిత్స కోసం వేచి ఉన్నప్పుడు వేడెక్కిన వ్యక్తిని చల్లబరచడానికి తక్షణ చర్య తీసుకోండి. వ్యక్తిని నీడలో లేదా ఇంటి లోపలకి చేర్చండి. అదనపు దుస్తులను తీసివేయండి. డీఈవో ప్రధాన జిల్లా వైద్య అధికారుల కార్యాలయాల నుండి పారామెడికల్ సిబ్బంది సేవలను అభ్యర్థించాలి . అటువంటి పారా మెడికల్ స్టాఫ్ సభ్యుడు ప్రతి మొబైల్ పెట్రోల్ యూనిట్ ,సెక్టార్ ఆఫీసర్‌తో పాటు వారి వాహనాల్లో అవసరమైన మందులతో పాటుగా ఉంటారు.

మీ ప్రథమ చికిత్స వస్తు సామగ్రిలో మీకు అవసరమైన కొన్ని పరికరాలు:

1. పట్టీలు (అన్ని పరిమాణాలు),2.స్టెరైల్‌గాజుగుడ్డ పట్టీలు., 3. కాటన్ బాల్స్ మరియు కాటన్ టిప్డ్ స్వాబ్స్. 4. తక్షణ చల్లని ప్యాక్‌లు., 5. థర్మామీటర్. 6. పునర్వినియోగపరచలేని రబ్బరు పాలు లేదా సింథటిక్ చేతి తొడుగులు.

**హీట్ వేవ్:** నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ద్వారా చేయవలసినవి ,చేయకూడనివి ● హీట్ వేవ్ పరిస్థితులు శారీరక ఒత్తిడికి కారణమవుతాయి, ఇది మరణానికి కూడా దారితీయవచ్చు హీట్ వేవ్ సమయంలో ప్రభావాన్ని తగ్గించడానికి, హీట్ స్ట్రోక్ కారణంగా తీవ్రమైన అనారోగ్యం లేదా మరణాన్ని నివారించడానికి, మీరు ఈ క్రింది చర్యలు తీసుకోవచ్చు. ముఖ్యంగా మధ్యాహ్నం 12.00 నుండి 3.00 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం మానుకోండి. తగినంత నీరు త్రాగండి మరియు వీలైనంత తరచుగా, దాహం లేకపోయినా తేలికైన, లేత రంగు, వదులుగా ,పోరస్ కాటన్ దుస్తులను ధరించండి. రక్షణ కళ్లజోడు ఉపయోగించండి, ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు/టోపీ, బూట్లు లేదా చప్పల్స్. బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించండి. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయట పని చేయడం మానుకోండి. ప్రయాణిస్తున్నప్పుడు, మీతో పాటు నీటిని తీసుకెళ్లండి. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ , కార్బోనేటేడ్ శీతల పానీయాలకు దూరంగా ఉండండి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని మానుకోండి, పాత ఆహారాన్ని తినవద్దు. మీరు బయట పని చేస్తుంటే, టోపీ లేదా గొడుగు ఉపయోగించండి , మీ తల, మెడ, ముఖం , అవయవాలపై తడి గుడ్డను ఉపయోగించండి. పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను లేదా పెంపుడు జంతువులను ఉంచవద్దు. మీకు మూర్ఛ అనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. ఓఆర్ఎస్, లస్సీ, తోరణి (బియ్యం నీరు), నిమ్మ నీరు, మజ్జిగ మొదలైన ఇంట్లో తయారుచేసిన పానీయాలు వాడండి, ఇవి శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయి. జంతువులను నీడలో ఉంచండి , వాటిని త్రాగడానికి పుష్కలంగా నీరు ఇవ్వండి.మీ ఇంటిని చల్లగా ఉంచండి, కర్టెన్లు, షట్టర్లు లేదా సన్‌షేడ్‌లను ఉపయోగించండి మరియు రాత్రి కిటికీలను తెరవండి.ఫ్యాన్లు, తడి దుస్తులను వాడండి , తరచుగా చల్లటి నీటితో స్నానం చేయండి.

***- వడదెబ్బ వల్ల ప్రభావితమైన వ్యక్తికి చికిత్స చేయడానికి చిట్కాలు***

వ్యక్తిని చల్లని ప్రదేశంలో, నీడకింద పడుకోబెట్టండి. తడి గుడ్డతో ఆమెను/అతన్ని తుడవండి/వాష్ చేయండి. శరీరం తరచుగా. తలపై సాధారణ ఉష్ణోగ్రత నీటిని పోయాలి. తీసుకురావడం ప్రధాన విషయం శరీర ఉష్ణోగ్రత డౌన్. వ్యక్తికి ఓఆర్ఎస్ త్రాగడానికి లేదా నిమ్మ సర్బత్/తోరణి లేదా శరీరాన్ని రీహైడ్రేట్ చేయడానికి ఉపయోగపడే ఏదైనా ఇవ్వండి. వ్యక్తిని వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లండి. హీట్ స్ట్రోక్‌లు ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్నందున రోగికి తక్షణ ఆసుపత్రి అవసరం. అలవాటుపడుట ప్రమాదంలో ఉన్న వ్యక్తులు చల్లని వాతావరణం నుండి వేడి వాతావరణానికి వచ్చిన వారు. హీట్ వేవ్ సీజన్‌లో మీరు అలాంటి వ్యక్తి(లు) మీ కుటుంబాన్ని సందర్శించి ఉండవచ్చు. శరీరం వేడికి అలవాటు పడే వరకు వారు ఒక వారం పాటు బహిరంగ ప్రదేశంలో కదలకూడదు, పుష్కలంగా నీరు త్రాగాలి. హీట్‌వేవ్ సమయంలో వేడి వాతావరణానికి క్రమంగా బహిర్గతం చేయడం ద్వారా అలవాటుపడటం సాధించబడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, ప్రోగ్రాం అధికారి రాంచందర్ రావు, వంశీ కృష్ణ, పరిమళ, సీహెచ్‌వో మన్నెమ్మ, మధు హెచ్ చంద్రయ్య ,ఎంపీహెయో ,అశ కార్య కర్త లు పాల్గొన్నారు

## డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలను విద్యా సంవత్సరం చివరి వరకు కొనసాగించాలి

### - పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి
### - డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల కళాశాల అధ్యక్షుడు డాక్టర్ కృష్ణ గోపాల్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలను విద్యా సంవత్సరం చివరి వరకు కొనసాగించి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల కళాశాల అధ్యక్షుడు డాక్టర్ కృష్ణ గోపాల్ డిమాండ్ చేశారు గురువారం కొండనాగుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల సమావేశాన్ని నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్లను పూర్తి అకాడమిక్ ఇయర్ కు ఎంపిక చేసుకుని యూనివర్సిటీల అల్మానక్ ప్రకారంగా సంవత్సరంలో 6 ,7 నెలలకు మాత్రమే పని చేయించుకుని ఆ తర్వాత మీ దారి మీదే అనే తీరు గెస్ట్ లెక్చలర్లకు తీవ్ర మానసిక సంఘర్షణకు ,మనోవేదనకు గురిచేస్తుందని విద్యార్థులకు ప్రిపరేషన్ హాలిడేస్, ఫెస్టివల్ హాలిడేస్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయనే కారణంగా పాఠాలు బోధించడం లేదని గెస్టు లెక్చలర్ల సేవలకు విరామం ఇవ్వడం, జీతాలు లేకుండా పని చేయించుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని పాఠాలు బోధిస్తేనే పైసలిస్తామనే విధానం ఉన్నత విద్యావంతులను అవమానించడమే అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యాసంస్థలలో అనుసరించని పద్ధతిని ఇంటర్ , రెసిడెన్షియల్ కేజీబీవీ లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చలర్లను విద్యా సంవత్సరం చివరి రోజు వరకు విధుల్లో తీసుకొని వారి సేవలను కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విధానాన్ని అమలు చేయడం ఉన్నత విద్యావంతులైన డిగ్రీ గెస్ట్ లెక్చలర్లను చిన్న చూపు చూడడమే అవుతుందని పేర్కొన్నారు కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్,కోశాధికారి పోతుల మల్లేష్ ముదిరాజ్, అధ్యాపకులు బాలరాజ్, గోపాల్ ,శివకుమార్ , గాయత్రి ,కదిరి వెంకట స్వామి యాదవ్,ముంతాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలి

### - ఉప- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఉప- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప అన్నారు. గురువారం స్థానిక పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సూపర్వైజర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశలకు హీట్ వేవ్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ద్వారా చేయవలసినవి, చేయకూడని అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హీట్ వేవ్ పరిస్థితులు శారీరక ఒత్తిడికి కారణమవుతాయి, ఇది మరణానికి కూడా దారితీయవచ్చన్నారు. హీట్ వేవ్ సమయంలో ప్రభావాన్ని తగ్గించడానికి, హీట్ స్ట్రోక్ కారణంగా తీవ్రమైన అనారోగ్యం లేదా మరణాన్ని నివారించడానికి, వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12.00 నుండి 3.00 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం మానుకోవలని, తగినంత నీరు త్రాగడం, వీలైనంత తరచుగా, దాహం లేకపోయినా నీళ్లు తాగాలి, తేలికైన, లేత రంగు, వదులుగా, పోరస్ కాటన్ దుస్తులను ధరించాలన్నారు. రక్షణ కళ్లజోడు ఉపయోగించాలన్నారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు/టోపీ, బూట్లు లేదా చప్పల్స్ ధరించాలి, బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించాలన్నారు. బయటికి వెళ్ళేటప్పుడు తాగేందుకు నీటిని తీసుకెళ్లాలన్నారు. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటేడ్ శీతల పానీయాలకు దూరంగా ఉంచాలన్నారు. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని మానుకోండి, మసాలాలు కలిగిన ఆహారాన్ని తినవద్దన్నారు. బయట పని చేస్తుంటే, టోపీ లేదా గొడుగు ఉపయోగించండి మరియు మీ తల, మెడ, ముఖం, అవయవాలపై తడి గుడ్డను ఉపయోగించాలన్నారు. ప్రతి ఆశ, ఆరోగ్య కార్యకర్త ఇంటింటికి తిరిగి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయాలన్నారు. ఓఆర్ఎస్, లస్సీ, తోరణి (బియ్యం నీరు), నిమ్మ నీరు, మజ్జిగ మొదలైన ఇంట్లో తయారుచేసిన పానీయాలు వాడండి, ఇవి శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయన్నారు. ఇంటిని చల్లగా ఉంచండి, కర్టెన్లు, షట్టర్లు లేదా సన్‌షేడ్‌లను ఉపయోగించండి, రాత్రి కిటికీలను తెరవలన్నారు. ఫ్యాన్లు, తడి దుస్తులను వాడండి, తరచుగా చల్లటి నీటితో స్నానం చేయాలన్నారు. వడదెబ్బ వల్ల ప్రభావితమైన వ్యక్తికి చికిత్స చేయడానికి చిట్కాలు పాటించాలని.. అందులో ప్రధానంగా.. వ్యక్తిని చల్లని ప్రదేశంలో, నీడ కింద పడుకోబెట్టండి. తడి గుడ్డతో ఆమెను/అతన్ని తుడవండి/కోల్డ్ బాత్ చేయండి. శరీరం పై, తలపై సాధారణ ఉష్ణోగ్రత నీటిని పోయాలి. వ్యక్తికి ఓఆర్ఎస్ త్రాగడానికి లేదా నిమ్మ సర్బత్/తోరణి లేదా శరీరాన్ని రీహైడ్రేట్ చేయడానికి ఉపయోగపడే ఏదైనా ద్రవ పదార్థాలు ఇవ్వండి. వ్యక్తిని వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయండి , అదేవిధంగా వడదెబ్బ తగిలిన వ్యక్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయడానికి 108 అంబులెన్సును ఉపయోగించండన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ టి. మాధుర్య , డాక్టర్ రాధిక, డిపిహెచ్ఎన్ఓ. వరలక్ష్మి, అర్బన్ సెంటర్లు సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో నేడు విద్యుత్ అంతరాయం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయటం, ట్రీ కటింగ్ కారణంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం 05:30 గంటల నుంచి 06:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గద్వాల పట్టణ విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డు ,రాధ కృష్ణ కాలనీ, బీరెలి చౌరస్తా ,వేణు కాలనీ, టీచర్స్ కాలనీ , ప్రభుత్వ ఆసుపత్రి , రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## కేజీబీవీ విద్యార్థిని అభినందించిన కలెక్టర్ ఉదయ్ కుమార్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థిని పగిళ్ల వరలక్ష్మి ఇంగ్లీష్ మీడియంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 9,7 జీపీఏ సాధించి జిల్లాలోని కేజీబీవీ పాఠశాల్లోనే జిల్లా రెండవ స్థానంలో నిలవడంతో గురువారం జిల్లా కేంద్రలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఉదయ్ కుమార్ విద్యార్థిని పగిళ్ల వరలక్ష్మిని సన్మానించి, అభినందించారు. విద్యార్థిని వెంట కేజీబీవీ ఎస్వో మంజుల, టీచర్లు ఉన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల అధ్యక్షులకు, కౌన్సిలర్లు ,వార్డు ఇంచార్జ్ లు, బూతు అధ్యక్షులు, ప్రజలు ,కార్యకర్తలకు, ఈ నెల 4వ తేదీన శనివారం సాయంత్రం 4:00 గంటలకు తెరు మైదానం లో భారీ బహిరంగ సభ ఉండును.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కేంద్ర సహకార ప్రసారాల శాఖ సహాయ మంత్రి మురుగన్,మరియు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మరియు మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె. అరుణ, ఎంపీ రాములు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ హాజరుకానున్నారు. ఇట్టి కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడపత్రి గ్రామంలో ఆర్టీసీ బస్సు మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో మోటర్ సైకిల్ పై వెళ్తున్న యువకుడికి కాలు విరిగిన సంఘటన చోటు చేసుకున్నది వివరాలు ఇలా ఉన్నాయి గోపాల్పేటకు బండపల్లి తాడు నాకు చెందిన రవి నాయక్ వనపర్తి నుండి గోపాల్పేటకు వస్తుండగా నాగర్కర్నూల్ డిపో ఆర్టీసీ బస్సు నాగర్ కర్నూల్ నుంచి వనపర్తి వెళు ృచుండగా మండల పరిధిలోని తాడిపర్తి మలుపు దగ్గర ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా రవి నాయక్ ఎడమకాలు పూర్తిగా విరిగిపోయింది దీంతో గ్రామస్తులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి ఏరియా ఆసుపత్రికి తరలించారు

# హెూం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తాం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** హెూం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీనునాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వృద్ధులు, వికలాంగులు హెూం ఓటింగ్ కోసం ఫారం- 12డి ద్వారా 88 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు, ఈ నెల 3, 4 తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ అధికారులు హెూం ఓటింగ్ చేసుకున్న వారికి సమాచారం అందించి ఇంటి వద్దకు వెళ్తారని, ఇంటి వద్ద వారు లేనిచో మరుసటి రోజు సంబంధిత పోలింగ్ అధికారులు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు, రెండు రోజులలో హెూం ఓటింగ్ వినియోగించుకొని యెడల ఆ ఓటర్లు పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి ఓటు వేయడానికి వీలు ఉండదని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ పేర్కొన్నారు, హెూం ఓటింగ్ ప్రక్రియ అంతా వీడియోగ్రఫీ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, దీనిపై పోటీలో ఉన్న అభ్యర్థులకు సైతం ముందస్తు సమాచారం ఇస్తామన్నారు, ఈ ప్రక్రియను వీక్షించడానికి అభ్యర్థి లేదా వారి ఏజెంటు కు అవకాశం ఉన్నదని తెలిపారు, అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ కొరకు నమోదు చేసుకున్న ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈనెల 3 నుండి 8 వరకు కల్వకుర్తిలోని మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోగలరని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ సూచించారు. నాగర్ కర్నూల్ లోక్ సభ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు కానీ రాజకీయ పార్టీల ప్రతినిధులు పైన పేర్కొన్న తేదీలలో సంబంధిత ప్రదేశంలో సమయపాలన అనుసరించి హాజరుకావాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నాయక్ తెలిపారు.

# ఎన్టీఆర్ కళాశాలకు మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ ప్రశంసా పత్రం అందజేత



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** జాతీయ మేధో హక్కుల అవగాహన మిషన్ లో భాగంగా భారత ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమంలో భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన ఆజాది క అమృత్ మహెూత్సవ కాలంలో మేధ హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రతిష్టాత్మకమైనటువంటి పేటెంట్లు డిజైన్లు మరియు ట్రేడ్ మార్కులపై సమాజంలో చైతన్యం తీసుకురావడానికి ఎన్టీఆర్ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల చేసిన కృషిలో భాగంగా భారత ప్రభుత్వము మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారి నుండి కళాశాలకు ప్రత్యేకమైన అభినందన పత్రము అందజేశారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వము పరిశ్రమలు మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ వారు అందించినటువంటి ఈ అభినందన పత్రాన్ని పియు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయకుమార్ గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమాజంలో మేధో హక్కులపై అవగాహన కల్పించడం మరియు కొత్తగా పేటెంట్ల రిజిస్ట్రేషన్స్ డిజైన్స్ మరియు ట్రేడ్ మార్కుల పై పూర్తి అవగాహన కల్పించడము ఒక గొప్ప లక్షణం అని చెప్తూ కళాశాలను మరియు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులను వారు అభినందించసారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ ఐ. ఆంజనేయులు, కళాశాల అధ్యాపకులు కేశవర్ధన్ గౌడ్, ప్రదీప్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. ఓటర్ల అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యన్ని రక్షిస్తుందని, ఓటు భారత పౌరుని స్వతంత్ర హక్కు అని ప్రజలకు వివరించారు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, నూతన ఓటు కోసం ఆన్లైన్ దరఖాస్తు చేయడానికి ceotelangana.nic.inలో Form-06 ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, కాలనీ వాసులు, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, మెప్మా సిబ్బంది మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రాయన్పల్లిలో ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని చంద్రాయన్పల్లిలో వీరాజంనేయ స్వామి దేవాలయంలో గురువారం ఆలయ చైర్మన్ సందడి సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా బ్యాండు మేళాల నడుమ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులార తిలకించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వసంతసాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ సొప్పరి పర్వతాలు, పల్లె వెంకటయ్య , శ్రీను , చరణ్ రామస్వామి ఆలయ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్,
అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్,
మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు,
తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456